# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | గురువారం, 04 - జూలై - 2024 | సంపుటి : 16 | సంచిక : 350 | పేజీలు 06 | వెల : 6/-


## కౌలు రైతులను ఆదుకుంటాం

- విలీన మండలాల సాధన కోసం దీక్ష చేయండి
- బీఆర్ఎస్ నేతలకు డిప్యూటీ సీఎం భట్టి సూచన
- బీజేపీ, బీఆర్ఎస్‌ల ఒప్పందం మేరకు విలీనం
- రైతు భరోసాపై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం
- బాబు, రేవంత్ సీఎంలే..గురుశిష్యులు కాదు
- 6న విభజన సమస్యల పరిష్కారంపై చర్చ



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీఆర్ఎస్ నాయకులకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన ఏడు మండలాల సాధన కోసం దీక్ష చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా సమయంలోనే కేంద్ర ప్రభుత్వ ఆర్డినెన్స్ ద్వారా ఆ మండలాలను విలీనం చేసిందని విమర్శించారు. అప్పుడు కేసీఆర్ ఏమీ మాట్లాడలేదన్నారు. పార్లమెంటులో బీఆర్ఎస్, బీజేపీ ఒప్పందం మేరకే మండలాల విలీనం జరిగిందని చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఠాగూర్‌తోపాటు పార్టీ సీనియర్ నేతలతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఏడు మండలాలు పోవడానికి కారణం బీఆర్ఎస్, బీజేపీనే అన్నారు. తమ పార్టీ మద్దతు ఇస్తుందన్నారు. విభజన చట్టంలో ఏడు మండలాల ప్రస్తావన లేదని గుర్తు చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ఆర్డినెన్సుతో ఏడు మండలాలను ఏపీలో కలిపారని చెప్పుకొచ్చారు. వాటి కోసం పోరాటం చేస్తానంటూ అసెంబ్లీలో చెప్పిన కేసీఆర్ ఏమయ్యారని ప్రశ్నించారు. మంత్రివర్గ విస్తరణపై పూర్తిగా అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. టీపీసీసీ నూతన చీఫ్ విషయంలో కసరత్తు కొనసాగుతున్నదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని వెల్లడించారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందనీ, ఆ తర్వాత పదిహేనేండ్లు తామే అధికారంలో ఉంటామంటూ కేసీఆర్ కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. చింతకాని మండలంలో రైతు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. ఆత్మహత్య వెనుక ఎవరున్నారనే దిశగా దర్యాప్తు కొనసాగుతున్నదని తెలిపారు. ఆత్మహత్య వెనుక ఎవరున్నా విడిచిపెట్టేది లేదని స్పష్టం చేశారు. హరీశ్‌రావు కల్లిబొల్లి మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ తప్పిదాలు ఆయన్ని వెంటాడుతున్నాయని వివరించారు. రైతు భరోసాపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. దీనిపై మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించామన్నారు.



## మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

**న్యూఢిల్లీ :** రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం రాజ్యసభలో బదులిచ్చారు. విపక్షాల నిరసనల మధ్య ప్రధాని తన ప్రసంగం కొనసాగించారు. రాబోయే ఐదేండ్లలో పేదరికంపై పోరాటంలో విజయం సాధిస్తామని చెప్పారు. గత పదేండ్ల అనుభవాలతో తాను ఈ మాట చెబుతున్నానని అన్నారు. ఈ ఐదేండ్లలో మరిన్ని కీలక నిర్ణయాలు ఉంటాయని అన్నారు. భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే నాటికి ఆ ప్రభావం అన్ని రంగాలపై ఉంటుందని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా కాంగ్రెస్ తీరు మారలేదని ఎద్దేవా చేశారు. 140 కోట్ల మంది ప్రజలను విపక్షాలు అవమానిస్తున్నాయని వ్యాఖ్యానించారు. రాజ్యాంగం వల్లే తనలాంటి వారు పార్లమెంట్ వరకూ రాగలిగారని పేర్కన్నారు. కాంగ్రెస్ హయాంలో రూ. 60000 కోట్ల వరకూ రైతుల రుణాలు మాఫీ చేసినా లబ్ధిదారుల జాబితాలో చిన్న, సన్నకారు రైతుల పేర్లు చేర్చలేదని ఆరోపించారు.


### సభ నుంచి విపక్షాల వాకౌట్

రాజ్యసభలో ప్రధాని ప్రసంగానికి విపక్షాలు అడుగడుగునా అడ్డుతగిలాయి. విపక్ష నేత మాట్లాడేందుకు అనుమతించకపోవడాన్ని నిరసిస్తూ సభ్యులు గందరగోళం సృష్టించారు. విపక్ష నేత మాట్లాడేందుకు అనుమతించాలని నినాదాలు చేస్తూ ప్రధాని ప్రసంగానికి అడ్డుతగిలారు. పాలక పక్ష తీరును నిరసిస్తూ విపక్ష ఎంపీలు నినాదాలు చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. విపక్షాలు ఎగువ సభ ఔన్నత్యాన్ని దిగజారుస్తున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. సభను విపక్షాలు అవమానించడం తగదని, వారి తీరు మారకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ గూటికి కేకే

### ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే సమక్షంలో చేరిక

న్యూఢిల్లీ :
బీఆర్ఎస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు బుధవారం నాడిక్కడ ఏఐసీసీ కార్యాలయంలో కె.కేశవరావుకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ, తెలంగాణ ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు ఎ.రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ
## నల్లాల్లో బురద నీరు..



## ఎంఎల్ఏలపైనే కేసులా?

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బిఆర్ఎస్ ఎంఎల్ఏలు కౌశిక్ రెడ్డి, కోవ లక్ష్మీలపై కేసు నమోదు చేయటాన్ని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలను బెదిరించే ఉద్దేశంతోనే ఇలాంటి అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. ప్రజా పాలనంటే ప్రశ్నించే ప్రజాప్రతినిధులపై అక్రమ కేసులు పెట్టటమేనా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. బిఆర్ఎస్ కార్యకర్తలు, ప్రశ్నించే మీడియా, ప్రజాప్రతినిధులపై ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని కెటిఆర్ విమర్శించారు. ఇందిరమ్మ పాలన, ప్రజాపాలన అంటే ఇదేనా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇలాంటి ఎన్ని బెదిరింపులకు పాల్పడిన సరే బిఆర్ఎస్ ప్రజా గొంతుకగా ఉంటుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అక్రమ కేసులను చట్టపరంగా ఎదుర్కొంటామన్నారు. ఇప్పటికైనా ప్రతీకార చర్యలు మాని ప్రజలకు మేలు చేసే పనులు చేయాలని సూచించారు. ప్రజా సమస్యలను జెడ్‌పి సమావేశం దృష్టికి తీసుకురావటమే కౌశిక్ రెడ్డి చేసిన నేరమా..? అని కెటిఆర్ ప్రశ్నించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలతో పాటు తరగతి గదులలో పారిశుధ్య నిర్వహణ, వసతుల కల్పన పైన మండల విద్యాధికారితో ఎంఎల్ఎ సమావేశం నిర్వహించటం తప్పా అని ప్రశ్నించారు. ఈ సమావేశానికి ఎందుకు హాజరయ్యారు అంటూ మండల విద్యాధికారులకు డిఇఒ అక్రమంగా నోటీసులు ఇవ్వటమేమిటి అని అడిగారు.



## విస్తరిస్తున్న మరో మహమ్మారి..

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కరోనా మహమ్మారి పోయిందనుకుంటే.. మరో మహమ్మారి జనాలను వెంటాడుతోంది. తాజాగా జికా వైరస్ ప్రజలను హడలెత్తిస్తోంది. వేగంగా వ్యాప్తి చెందుతున్న ఈ వైరస్‌తో అనేక మంది ప్రజలు బాధితులుగా మారుతున్నారు. దీంతో అలర్ట్ అయిన కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్రాలను సైతం అప్రమత్తం చేసింది. జికా వైరస్ వ్యాప్తిపై రాష్ట్రాలకు కేంద్రం అలర్ట్ జారీ చేసింది. మహారాష్ట్రలో జికా వైరస్ కేసులు భారీగా నమోదవుతున్నాయి. దీంతో రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. జికా వైరస్ వ్యాప్తిపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్రాలకు కేంద్రం సూచించింది. ఆస్పత్రులలో ఒక నోడల్ అధికారిని నియమించాలని రాష్ట్రాలకు దిశానిర్దేశం చేసింది కేంద్ర ప్రభుత్వం. అదే విధంగా నివాస ప్రాంతాలు, కార్యాలయాలు, పాఠశాలలు, నిర్మాణ స్థలాలు, సంస్థలు, తదితర ప్రాంతాలలో నియంత్రణ కార్యకలాపాలను కట్టుదిట్టం చేయాలని సూచించింది.

### భయపెట్టిస్తున్న జికా వైరస్..

జికా వైరస్ దేశాన్ని హడలెత్తిస్తోంది. దేశంలో 2016లో గుజరాత్‌లో బయటపడిన మొదటి జికా కేసు.. క్రమంగా తమిళనాడు, మధ్యప్రదేశ్, రాజస్థాన్, కేరళ, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, కర్నాటకతో సహా అనేక రాష్ట్రాలకు వ్యాపించింది. మంగళవారం నాడు మహారాష్ట్రలో ఏకంగా 8 జికా వైరస్ కేసులు నమోదయ్యాయి. పూణెలో 6, కొల్హాపూర్, సంగమ్నేర్‌లో ఒక్కొక్కటి కేసులు నమోదు అయ్యాయి.

### ఇదెలా వ్యాపిస్తుంది..

జికా వైరస్ డెంగ్యూ, చికున్‌గున్యా వ్యాప్తికి కారణమయ్యే ఏడిస్ దోమల ద్వారా సంక్రమిస్తుంది. ఇది ప్రాణాంతకమైన వ్యాధి కానప్పటికీ.. గర్భిణీ స్త్రీలపై ప్రభావం చూపుతుంది. గర్భిణీ స్త్రీలకు జికా వైరస్ సోకినట్లయితే.. ఆ స్త్రీలకు జన్మించిన శిశువులలో జికా మైక్రోసెఫాలీ (తగ్గిన తల పరిమాణం)తో జన్మించే అవకాశం ఉంది. ఇది ఆందోళనకర పరిస్థితిని కల్పిస్తుంది. అందుకే జికా వైరస్‌కు సంబంధించిన లక్షణాలు ఏమైనా కనిపించిన వెంటనే.. ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ (ఎల్‌డిఎస్‌పి), నేషనల్ సెంటర్ ఫర్ వెక్టర్ బోర్న్ డిసీజెస్ కంట్రోల్ (ఎన్‌సివిబిడిసి)కి నివేదించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సూచించింది.

## వికలాంగురాలకి ఆర్థిక సాయం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మానసిక వికలాంగురాలు అయినటువంటి శికిలామెట్ల సుమతేజ 15 సంవత్సరాల క్రితం తండ్రిని నెల రోజుల క్రితం తల్లిని కోల్పోవడం జరిగింది. కావున బద్దుల అరవింద్ గారి జ్ఞాపకార్థం వారి మిత్రులు మరియు కుటుంబసభ్యుల సహకారంతో 100 కేజీల బియ్యాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరవింద్ మిత్రులు ఉప్పల నాగరాజు, కొండ శ్రీకాంత్, సికిలమెట్ల శివప్రసాద్, పానుబోతు గోపి, కొండ నవీన్ పాల్గొన్నారు.

## బొగ్గు గనుల వేలం నీటి పరీక్ష అవకతవగలపై వామ పక్షాల జేపీసీ నిరసన



### రేపు చేపట్టే వామపక్షాల పార్టీల నిరసన ప్రదర్శనను జయప్రదం చేయండి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బొగ్గు గనుల వేలం,నీట్ పరీక్ష అవకతవకలపై వామపక్ష పార్టీల రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపు అమలు చేయాలని జిల్లా కేంద్రంలోని కోటగల్లిలో గల ఎన్.ఆర్ భవన్‌లో వామపక్ష పార్టీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్(ప్రజాపంథా)జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా 61 బొగ్గు గనులను వేలం వేసేందుకు కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకి స్తున్నాయన్నారు.

తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో సింగరేణి సంస్థకు ఉన్న బొగ్గు గనులు వేలం వేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. అదే విధంగా జాతీయస్థాయి ప్రవేశ పరీక్ష నీట్ లీకేజీతో 24 లక్షల మంది విద్యార్థులు,వారి తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేసిందని కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నీట్ అవకతవకలు,బొగ్గు గనుల వేలంను వామపక్ష పార్టీలు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఈనెల 5న జిల్లా కేంద్రంలోని ధర్నా చౌరస్తాలో నిరసన ప్రదర్శన నిర్వ హిస్తున్నా మన్నారు. ఈ పిలుపును జయప్రదం చేయాలని కార్మిక, కర్షక, విద్యార్థి, మేధావులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.రమేష్ బాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్ సీపీఐ(ఎం.ఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, ఎంసిపిఐ (యు)జిల్లా బాధ్యులు శ్రీనివాస్, సీపీఐ (ఎం.ఎల్)మాస్ లైన్ నగర కార్యదర్శి ఎం.సుధాకర్, ఏఐఎఫ్డీఎస్ బాధ్యులు ఎం.రాజశేఖర్, పిడిఎస్యు బాధ్యులు జే. రాజేశ్వర్ పాల్గొన్నారు.

## బాలానగర్ ఐద్వా మహిళా సంఘము ఆధ్వర్యంలో సభ్యత్వ కార్యక్రమం..

### రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి.. ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం. వినోద



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ మండలం లోని దిల్ కుష్ నగర్ లో స్థానిక సమస్యలు ముఖ్యంగా బోర్లు రిపేర్ చేయాలి, కమ్యూనిటీ హాల్ కన్ సెక్షన్ కంప్లీట్ చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి ఆరు గ్యారెంటీలు పింఛన్లు కొత్తవారికి కూడ 4000 రూపాయలు వెంటనే ఇవ్వాలి కొత్త రేషన్ కార్డులు డబల్ బెడ్ రూమ్ ఇల్లులు అర్హులైన వారందరికీ ఇవ్వాలని అదేవిధంగా మహిళలకు 2500రూ. వెంటనే ఇవ్వాలని దిల్ కుష్ నగర్ లో సభ్యత్వ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం. వినోద జిల్లా ఉపాధ్యక్షులు ఏ.విజయ నాయకులు లక్ష్మి రాణి,అమీనా, ఆజీమ బేగం, గౌస్య సిరాజ్, పర్వీన్ రెహనా, సులోచన తదితరులు పాల్గొన్నారు...

## పుట్టపాక ప్రభుత్వ పాఠశాలలో అధికారుల నిర్లక్ష్యంతో భద్రత కరువు





టైమ్స్ అఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

పుట్టపాక గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్లో గుర్తుతెలియని వ్యక్తులు బీరువా పగలగొట్టి పిల్లలు దాచుకున్న కొంత డబ్బులు ఎత్తుకెళ్లారు. క్లాస్ రూమ్ లో ఉన్న మూడు ఫ్యాన్లను విరగొట్టినారు. ఇంతకుముందు కూడా ఎల్ఈడి సోలార్ లైట్స్ పలగొట్టినారు. స్కూలు సాయంత్రం ఆడుకునెందుకు వచ్చినవారు. ఆడుకునే సమయంలో పాఠశాల మూసిన తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి మద్యం త్రాగడానికి అడ్డా మారింది. అధికారుల నిర్లక్ష్యంతో భద్రత కరువు అయి నా బడి మద్యం సేవించి ఆ సీసాలని పల గొడుతున్నారు. చదువుకునే స్కూల్ పిల్లలకు గాజు పెచ్చులు గుచ్చుకొని చాలా ఇబ్బంది ఏర్పడుతుంది. ఎలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలను తీసుకువాలి.. గ్రామ ప్రజలు కోరుతున్నారు..

## ప్రజలు పట్టించిన ఇసుక లారీల పై..

### కేసు నమోదు చేయని పోలీసు, రెవెన్యూ....



టైమ్స్ ఆఫ్ వార్త -బిచ్కుంద

హజ్గుల్,కుర్లా మంజీరా నుండి అనుమతులు లేకుండా, ప్రభుత్వానికి రుసుము చెల్లించకుండా, అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలను రెవెన్యూ,పోలీసు, మైన్స్ అధికారులు పట్టించుకోకపోతే, ప్రజలే ముందుకు వచ్చి అక్రమంగా తరలిస్తున్న ఐదు లారీలను పోలీసు, రెవెన్యూ శాఖకు మంగళవారం అప్పగిస్తే, బుధవారం మధ్యాహ్నం "ఒంటి గంట వరకు" కూడా కేసు నమోదు చేయలేదని తెలిసింది. వార్త బయటికి పోకుండా రాజకీయ నాయకులతో ఇసుక సురులు అధికారులపై ఒత్తిడి తెచ్చి, కేసులు లేకుండా,మామూలు జరిమానా విధించి పంపిస్తున్నట్టు తెలిసింది. రైతులు, రోడ్లు నష్టపోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్న,ప్రజలు పట్టించిన చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం కలిగిస్తుందని రైతులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ రవాణా ఆపకపోతే పట్టించిన లారీలను మామూలు జరిమానా తో విధించినట్లయితే ఆందోళన ఉధృతం చేస్తామని బీజేపినాయకులు, రైతులు తెలిపారు. ఐదు లారీలపై కఠినమైన చర్యలు తీసుకొని రైతుల పంటలని, రోడ్లని పాడుకాకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ, పోలీస్ శాఖ పై ఉందని ప్రజలు కోరుతున్నారు. జరిమానా విధించి విడిచిపెడతారా? లేక కేసు చేస్తారా వేచి చూడాల్సిందే?

## డెంగువ్యాది సోకటముతో వైద్యం శిబిరం ఏర్పాటు

### సందర్శించిన జిల్లా వైద్యాధికారి.

### సీజనల్ వ్యాధులపై అవగాహన.



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

కల్లడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోగల మాక్లూర్ మండల మిడిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి,ఆరోగ్యం బాగాలేక,చికిత్స నిమిత్తం కల్లడి ప్రభుత్వాసుపత్రికి వెళ్లారు. అతనికి ఆరోగ్యా సిబ్బంది,రక్త పరీక్షలు నిర్వహించగా అతనికి డెంగు వ్యాదిలక్షనాలు వెలుబడ్డాయి. దీనితో అప్రమత్తమైన ఆరోగ్యా సిబ్బంది,మామిడిపల్లి గ్రామంలో బుధవారం వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని నిజామాబాద్ జిల్లా వైద్యాధికారి తుకారం సందర్శించారు. గ్రామ పంచాయతీ సెక్రెట్రి అరుణ్ తో కలిసి,డెంగ్యూ వ్యాధిసోకిన వ్యక్తి బాగోగులు తెలుసుకొని పలుసూచనలు చేశారు. గ్రామంలో సీజనల్ వ్యాధులగురించి తీసుకోవలసిన జాగ్రతలు, ప్రజలకు వివరించారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల సమక్షములో,విద్యార్థులకు సీజనల్ వ్యాధులు మలేరియా,డెంగు విషజ్వరాలు రాకుండా తీసుకొనవలసిన జాగ్రతల గురించి క్లుపంగా వివరించారు. గ్రామంలో ఎక్కడ వర్షనీరు నిలకుండా చూడాలని,చెత్త చెదారము లేకుండ పరిశరాలను శుభ్రంగా యుంచాలని గ్రామ సెక్రెట్రి అరుణ్ కు వీడిసి కి సూచించారు. 72 మంది రోగులకు చికిత్స నిర్వహించి,22 మందికి రక్తపరీక్షలు నిర్వ హించారు. కార్యక్రమములో జిల్లావైద్యులు తుకారంతో పాటు డాక్టర్ ప్రకాష్ కుమార్,సి హెచ్ ఒ ఆనంద్ కుమార్, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, బాగ్యలక్ష్మి, నారాయణ, సుజాత, సుధాకర్, సరిత, స్నేహ, శ్రీలేఖ, సూర్యకాంత్, ఆశమామిడిపల్లి వీడిసి, జిపి సెక్రెట్రి అరుణ్,పాల్గొన్నారు.

## 5న జరిగే జీపీ కార్మికుల ధర్నాను జయప్రదం చేయండి

### ఐ.ఎఫ్.టి.యు పిలుపు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 5న జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఐ.ఎఫ్.టి.యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కోట గల్లీలో గల శ్రామిక్ భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టి.యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం. ముత్తెన్న, ఎం. సుధాకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా జీవో నంబర్ 60 ప్రకారం వెంటనే వేతనాలు పెంచాలని, పెండింగ్ లో ఉన్న వేతన బకాయిలను చెల్లించాలని, ప్రతి నెల 5వ తేదీ లోపే వేతనాలు ఇవ్వాలని, పని భారం తగ్గించాలని తదితర డిమాండ్లతో ఈనెల 5న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టి.యు) రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది అన్నారు. ఈనెల 5వ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐ.ఎఫ్.టి.యు ఉపాధ్యక్షుడు ఎం. వెంకన్న, జిల్లా నాయకులు బి. లింగం తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి ఎంపీపీ గోవర్ధన్ రెడ్డిని సన్మానించిన మండల, మున్సిపల్ జర్నలిస్టులు



టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:

శంకర్‌పల్లి ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి పదవీకాలం ఇటీవల ముగిసింది. మండల, మున్సిపల్ జర్నలిస్టులు ఎంపీపీని మర్యాద పూర్వకంగా కలిసి, ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీపీని కలిసిన వారిలో సీనియర్ జర్నలిస్టులు మల్లికార్జున్, సురేందర్ దివాకర్, చంద్రశేఖర్, జయచందర్, మహేందర్, భాస్కర్ రెడ్డి, జిలాని, మహేష్, ప్రవీణ్, సురేందర్, కృష్ణ, రాజేష్ గౌడ్, పరమేష్, శివారెడ్డి ఉన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి



### రాష్ట్ర అధ్యక్షుడు జగదీశ్వర్, జిల్లా జేఏసీ చైర్మన్ కిషన్ ఆధ్వర్యంలో మంత్రులకు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర చైర్మన్, టీఎన్జీవో కేంద్ర సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ అధ్యక్షతన, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును రవీంద్ర భారతి పర్యాటక భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి పూల మొక్క అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ సమస్యలు, రావలసిన కరువు భత్యాలపై, ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు, సాంస్కృతిక కళాకారుల సమస్యలపై చర్చించగా సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలో ఉద్యోగుల సమస్యలన్ని టిని పరిష్కరించేందుకు సీఎం సుముకతతో ఉన్నారని, త్వరలో ఉద్యోగ లోకానికి తీపి కబుర్లు ఉంటాయని తెలిపారు. అనంతరం రాష్ట్ర సచివాలయంలో



పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దినసరి అనసూయ సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి ఉద్యోగుల సమస్యలతోపాటు అంగన్వాడి టీచర్ల సమస్యల్లో భాగంగా పదోన్నతులలో టీచర్లకు వయసు సడలింపు చేయవలసిందిగా, ఇతరత్రా సమస్యలపై వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర శాఖ పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, టిఎన్జీవో కేంద్ర సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంప్లాయ్ జేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్, టీఎన్జీవో కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి ముజీబ్, నిజామాబాద్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, సహాధ్యక్షుడు చిట్టి నారాయణ రెడ్డి, కేంద్ర బాధ్యులు పోల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ హుస్సేన్ పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
04-07-2024


# బిచ్కుంద సొసైటీలో రైతుబంధుపై అభిప్రాయ సేకరణ



**టైమ్స్ ఆఫ్ వార్త- బిచ్కుంద.**

రైతుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ బాలాజీ అన్నారు బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు పథకం అమలుపై సహకార సంఘం సభ్యులకు ప్రజలకు అభిప్రాయ సేకరణ, సూచనలపై ప్రత్యేక సర్వసభ్య సమావేశాన్ని బిచ్కుంద సొసైటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ. రైతు పాస్ బుక్ ఒక్కంటికి ఐదు ఎకరాలకు రైతు బంధు వర్తింప చేయాలని సూచించారు. మరి కొద్ది మంది పది ఎకరాలు మరియు ఎర్రటి నీళ్లలో 15 ఎకరాల వరకు రైతు బంధు వర్తింపచేయాలని కోరారు చిన్న స్థాయి ఉద్యోగు లందరికీ ఐదు ఎకరాల వరకు రైతుబంధు అమలు చేయాలని సభా దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం తదితర గ్రామాల రైతులు మాట్లాడుతూ. 10 ఎకరాలు ఉన్న వారు కూడా రైతులేనని, వారికి పెట్టుబడి అవసర ముంటుందని, పది ఎకరాలను పరిగణలోకి తీసుకుని రైతుబంధు వర్తింపచేయాలని అన్నారు. మరికొందరు మాట్లాడుతూ. ఉద్యోగం కష్టపడి చదివితే వచ్చింది కనుక వారికి భూములు కలిగి ఉన్నాయని, కాబట్టి ఉద్యోగానికి, వ్యవసాయానికి బేధాభిప్రాయాలు లేకుండా రైతు బంధు వర్తింప చేయాలని అన్నారు. ఇంకొందరు మాట్లాడుతూ. గత ప్రభుత్వాలు పంపిణీ చేసిన అసైన్మెంట్, శిఖం, పరం పోగు భూములకు పట్టాపాస్ బుక్కులు రైతుబంధు అమలుపర్చి ప్రాథమిక ఆ సహకార సంఘాల ఆధ్వర్యంలో రైతుబంధు అమలు సభలను రైతువేదికల యందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి సొసైటీ చైర్మన్ బాలాజీ ఉపాధ్యక్షులు యాదవ రావు సొసైటీ డైరెక్టర్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లికార్జున అప్ప కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధర్పల్లి గంగాధర్ రైతులు తదితరులు పాల్గొన్నారు

# విరమణ పదవులకే సేవకు కాదు : ఎమ్మెల్యే కుంభం



**టైమ్స్ ఆఫ్ వార్త - వలిగొండ:**

ప్రజాసేవలో ఉండే ప్రజాప్రతినిధులకు, రాజకీయ నాయకులకు పదవీ విరమణ అనేది తాత్కాలిక విరామం మాత్రమే అని. ప్రజాసేవ నిరంతర ప్రక్రియని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని నర్సాయిగూడెం గ్రామ అమరావతి గార్డెన్ లో నిర్వహించిన ఎంపీటీసీ ల పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీల పదవీకాలం ముగిసినందున ఇప్పటి వరకూ పదవుల్లో ఉన్న వారు సేవల నుంచి విరమించినట్టు కాదన్నారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవ ఎవరైనా చేయొచ్చని, పదవులనేవి అలంకరణ మాత్రమే అని అన్నారు. మండల ప్రాదేశిక సభ్యులను ఘనంగా ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజు జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా, బాల నరసింహ, ఎంపీటీసీలు ,స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ,ఎంపీఓ ,కేదార్ ఈశ్వర్, మాజీ సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల్లో రెడ్ క్రాస్ ముందంజా..

**జిల్లా కలెక్టర్రాహుల్ రాజ్**

**రాష్ట్రంలో మూడు ఆసుపత్రులు,రక్తనిధి కేంద్రాలు**

**రాష్ట్రములో .57 మంది రెడ్ క్రాస్ సభ్యులు**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలిసిన**

**రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా రిటైర్డ్ (ఐఏఎస్ అధికారి)**



**టైప్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్**

బుధవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్,అజయ్ మిశ్రా, సభ్యులు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తో సమావేశం అయ్యారు రెడ్ క్రాస్ కార్యకలాపాలపై ,రెడ్ క్రాస్ చైర్మన్ జిల్లా కలెక్టర్ తో చర్చించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా మాట్లాడుతూ సేవా కార్య క్ర మాల్లో రెడ్ క్రాస్ సంస్థ ముందు వరసలో దూసుకు పోతుందని ప్రసుతము 57 వేల సభ్యులున్న రెడ్ క్రాస్ బీద కుటుంబాలకు ఆర్థిక సహాయము అంది స్తుందన్నారు. జిల్లా'కమిటి తో ప్రత్యేక సమావేశమై భవిష్యత్తులో చేపట్టాల్సిన సేవా కార్య క్ర మాల పైన విసృత చర్చ జరిపారు. ఉచిత వైద్య సదుపాయం పై ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు/ ఆసుపత్రులు, 8 రక్త నిధి కేంద్రాలు, 157 సిబ్బంది తో నడుస్తున్నాయని అన్నారు. తల సేమియా రోగులకు ఆరోగ్యశ్రీ రెడ్ క్రాస్ ఉచిత పరీక్షలు మందులను అందజేయటమే కాక భోజన వసతి కల్పిస్తున్నామన్నారు ప్రభుత్వ పరంగా కొంత ఆర్థిక సాయం అందుతున్నమరింతగా నిధులు సమకూరుస్తే ఆసుపత్రుల సంఖ్య పెంచి బీద రోగులకు మరింత వైద్యం ఉచితంగా అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా చైర్మన్ లైన్స్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి,రాష్ట్ర మేనేజ్మెంట్ సభ్యులు సింగం శ్రీనివాస్ రావు,యాదగిరి,డిజి శ్రీనివాస్ శర్మ, కైలాసం,దామోదర్ రావు,మద్దెల సత్యనారాయణ,శేష చారి,ప్రభు రెడ్డి సుజాత, భాగ్యరేఖతదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వినర్ దండి వెంకట్‌పై అక్రమ కేసును తీవ్రంగా ఖండిస్తున్నాం

**బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి,**

**బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కే. పర్వతాలు**

**ముఖ్యమంత్రిని కలిశాక ఉద్యమ రూపాన్ని ప్రకటిస్తాం**

**తెలంగాణ గడ్డపై ఇదే మొదటి కేసుగా భావిస్తున్నాం**

**దండి వెంకట్ దేశంలో బహుజన రాజ్య సాధనకు**

**నిజామాబాద్ గడ్డ సాక్షిగా ఉద్యమాన్ని ఉధృతం చేశాడు**

**ఆయనపై పెట్టిన కేసును వెనక్కి తీసుకోని పక్షంలో**

**రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం**

**విలేకరుల సమావేశంలో రాష్ట్ర నాయకులు**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

బహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ పై పెట్టిన అక్రమ కేసును తీవ్రంగా ఖండిస్తున్నామని బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి, బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కే. పర్వతాలు అన్నారు. బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకుడు యస్. సిద్ధి రాములు అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బహుజన లెఫ్ట్ ఫ్రంట్, బహుజన పొలిటికల్ సెంటర్, బహుజన కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీలు కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె. పర్వతాలు మాట్లాడుతూ దళిత బహుజనుల విముక్తి కోసం నిరంతరం పరితమించే దండి వెంకట్ పై అక్రమ కేసు పెట్టడం వెనక రాజ్యం కుట్ర దాగి ఉన్నదని, ఈ అక్రమ కేసును ప్రజా ఉద్యమాలతోనే తిప్పి కొడతామని తెలుపుతూ ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిశాక మా ఉద్యమ రూపాన్ని ప్రకటిస్తామని అన్నారు. బహుజన పొలిటికల్ సెంటర్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ సాదు మాల్యాద్రి మాట్లాడుతూ ఉత్తర భారత్ లో ప్రజా ఉద్యమాల నాయకుల మీద ఎలాంటి అవహేళన కేసులు పెడతారో అదే తరహాలో తెలంగాణ గడ్డపై ఇది మొదటి కేసుగా మేం భావిస్తున్నాం అన్నారు. ఇంతటి నీచమైన కేసు ఆర్ఎస్ఎస్ భావజాలంతో కూడి ఉన్నదని,



ఇది ఒక దండి వెంకట్ పై పెట్టిన కేసు కాదని.. ఇది కమ్యూనిస్టులు, అంబేద్కర్ వాదులపై పెట్టిన కేసు అని అన్నారు. ఇది మా బుద్ధి బలంతో తిప్పికొడతామని చెప్పారు. బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర నాయకుడు పోడకంటి రాంబాబు మాట్లాడుతూ దండి వెంకట్ ఒక నిజామాబాద్ ప్రాంత బహుజన ఉద్యమ నాయకుడు మాత్రమే కాదని తెలంగాణ రాష్ట్రంలో ఈ దేశంలో బహుజన రాజ్య సాధనకు నిజామాబాద్ గడ్డ సాక్షిగా ఉద్యమాన్ని ఉధృతం చేశాడన్నారు. ఇది అగ్రకుల పాలక రాజ్యానికి పెను సవాలుగా మారకముందే ఇలాంటి శక్తులను కు%శీ%గదీసేందుకే పోలీస్ యంత్రాంగాన్ని పావుగా వాడుకున్నారని ఆరోపించారు. ఇంతటి దుర్మార్గమైన పోలీసులను ఈ రాజ్యాన్ని బీసీ కమిషన్‌ను, జాతీయ కమిషన్ను ఆశ్రయించి పోలీస్ అధికారులను బోన్ లో నిలబెడతామని హెచ్చరించారు. బహుజన కార్మిక సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు చిట్యాల మధు మాట్లాడుతూ తక్షణమే కేసును వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని అన్నారు. నిజామాబాద్ బహుజన నాయకులు డి. యల్. మాల మాట్లాడుతూ తప్పుడు కేసును పోలీసులు వెనక్కి తీసుకోకపోతే నిజామాబాద్ గడ్డపైన మరో ఉద్యమాన్ని సరి చూడాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన కమ్యూనిటీ పార్టీ (బి,సి,పి,) రాష్ట్ర కార్యదర్శి, బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్, కే. పర్వతాలు, బహుజన పొలిటికల్ సెంటర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట కన్వినర్, సాదు మాల్యాద్రి, బిఎల్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు రాంబాబు, ఎస్. సిద్ధి రాములు, చిట్యాల మధు, సబ్బని లత, బిఎల్ ఎఫ్, బిడియస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల సాయ కృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీమణ్, బహుజన మహిళా సంఘం నిజామాబాదు జిల్లా నాయకులు జ్యోతి, దళిత సంఘం నాయకులు, దయానందు, బిఎల్టీయూ, నాయకులు రాజు, రాజేందర్, బిసి సంఘం నాయకులు బాల్ రాజు, సాయిలు, అన్న బామ్ సదే సంఘం నాయకులు సాయి కామ్లే తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ కలెక్టరేట్లో 17 శాఖలతో ఈ ఆఫీస్ ప్రారంభం

**పారదర్శక పాలనకు ముందడుగు**

**ఆగస్టు 15 వరకు పూర్తిస్థాయిలో ఈ ఆఫీస్ అన్ని శాఖలకు**

**డిజిటల్ లాగిన్ పాస్ వర్డ్స్ కేటాయింపు.**

**ప్రతి శాఖకు సంబంధించిన సమగ్ర సమాచారం**

**ఈ ఆఫీసులో లభ్యం**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్**

ప్రతి ఫైలు ఈ ఆఫీసు ద్వారా సంబంధిత అధికారి డిజిటల్ సంతకంతో తనకు పంపించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో కలెక్టర్ కార్యాలయంలో ఈ ఆఫీస్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శక పాలన దిశగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ఇక నుంచి ప్రతి ఫైలు మాన్యువల్ గా స్వీకరించడం జరగదని ఈ ఆఫీస్ ద్వారా రావాలని అన్నారు. ఈ ఆఫీసులోసంబంధిత శాఖల అధికారుల డిజిటల్ సంతకంతోపాటు జిల్లా కలెక్టర్ గారి సంతకం ఉంటుందని క్షణాల వ్యవధిలో పరిష్కరించడం జరుగుతుందని,చెప్పారు. ప్రతి శాఖకు సంబంధించిన ఫైల్స్ ఈ ఆఫీసులో స్కాన్ చేసి భద్రపరచడమే కాకుండా వారి వారి శాఖలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఈ ఆఫీసులో పొందుపరచడం జరుగుతుందని ఏ అధికారి ట్రాన్స్ఫర్ అయినా కూడా వచ్చే కొత్త అధికారికి వారి శాఖకు సంబంధించిన ఫైల్స్ ఈ ఆఫీసులో చూసుకొని పరిపాలన సులభతరం అవుతుందని చెప్పారు. ఈ ఆఫీస్ విధానంపై పలుమార్లు వివిధ శాఖల సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని మరల ఒకసారి అందరికీ శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. రెవిన్యూ వ్యవసాయ విభాగం,బీసీ వెల్ఫేర్ ఎస్సీ వెల్ఫేర్ సిపిఓ, సివిల్ సప్లై, ఎడ్యుకేషన్, మత్య శాఖ, ఉద్యానవన సెరికల్చర్ ,మెడికల్ మైనార్టీ, పంచాయతీరాజ్ డిఆర్డిఓ,స్త్రీ శిశు సంక్షేమం, జిఎం ఇండస్ట్రీస్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ భాగం, ఫారెస్ట్ వెటర్నరీ సంబంధించినశాఖలకు సంబంధించిన ఈ ఆఫీస్ ప్రారంభించబడిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈ డిస్టిక్ మేనేజర్ సందీప్,సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్యాకింగ్ పై ఆకర్షించేది ఒకటైతే లోపల ఉండే పదార్థాలు మరో విధం




**దీనిపై వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి**

**ఆహార కల్తీ చైతన్య సదస్సులో గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ తాన్యా నాయక్**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

మార్కెట్లో తరచూ లభించే కొన్ని ఉత్పత్తులలో ప్యాకెట్లపై ఆకర్షించే విధమైన బొమ్మలను వేస్తూ ప్యాకింగ్ లోపల నాసిరకంగా మరో విధంగా ఉండే పదార్థాలను అమ్ముతున్నారని, ఈ విషయంలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ తాన్యా నాయక్ సూచించారు. ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఆహార కల్తీ పై కిషన్ గంజ్ లో రామక్రిష్ణ మఠంలో అంగన్వాడీ టీచర్లకు ఆహార కల్తీ పై చైతన్య సదస్సులు నిర్వహించారు. కిషన్ గంజ్ లో గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ తాన్యా నాయక్ కారంపొడి, కందిపప్పు, వంట నూనెల్లో కల్తీ పై టెస్ట్ చెక్ నిర్వహించారు. ప్రభుత్వం ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు కెటాయించిన మొబైల్ టెస్టింగ్ ల్యాబ్ లో ఆహార కల్తీ పరీక్షలు నిర్వహించారు. అనంతరం జరిగిన చైతన్య సదస్సులో ఆయన మాట్లాడుతూ.., కంది పప్పు, కారంపొడిలలో ముఖ్యంగా సింథటిక్ కలర్స్, మెటనిల్ ఎల్లో, సూడాన్ కలుపుతారని తెలిపారు. వంట నూనెల పాకెట్ లపై కుకింగ్ ఆయిల్ అని మాత్రమే వ్రాసి ప్యాకింగ్ పై బొమ్మలు మాత్రం పొద్దు తిరుగుడు, వేరు శనగ వేయడం పై వినియోగదారులు జాగ్రత్త వహించాలని తాన్యా నాయక్ తెలిపారు. జిల్లా మహిళా సంక్షేమ అధికారి యస్. కే. రసూల్ బీ మాట్లాడుతూ.., అంగన్వాడీ సెంటర్ లకు ప్రభుత్వమే బియ్యం, టెట్రాపాలు, వంట నూనెలు, కారం పొడి, బాలామృతం సరఫరా చేస్తున్నదని, కాబట్టి నాణ్యతా స్థానికంగా ఎటువంటి సమస్యలు లేవని తెలిపారు. బియ్యం మాత్రం కొన్ని ప్రాంతాల్లో నాసిరకంగా ఉన్నాయని తెలిపారు. విజయ డెయిరీ మార్కెటింగ్ ఆఫీసర్ సుమిత్ర విజయ పాల నాణ్యతపై మాట్లాడారు. సదస్సుకు అధ్యక్షత వహించిన వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ.., అక్రమ లాభార్జనే ధ్యేయంగా జరుగుతున్న వ్యాపారంలో ఆహార కల్తీ సర్వే సాధారణమైపోయిందని, కాబట్టి వినియోగదారులలో నిరంతర చైతన్యమే శ్రీ రామ రక్ష అని అన్నారు. పాలలో హానికరమైన కల్తీ హైడ్రోజన్ పెరాక్సైడ్, అమ్మోనియం సల్ఫేట్ లను అరికట్టలేని పరిస్థితులు లేకుండా చూడాలని ఉన్నతాధికారులను కోరారు. ఫోర్టిఫైడ్ రైస్ పై మిల్లర్లు, చౌక డిపో డీలర్లకు అవగాహన కల్పించాలని, లేనట్లయితే కేంద్ర ప్రభుత్వ నిధులు సద్వినియోగం కావని అన్నారు. నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆహార కల్తీ పై చైతన్య కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని సాంబరాజు చక్రపాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి అధ్యక్ష, కార్యదర్శులు పెందోట అనిల్ కుమార్, సందు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు వి. యన్. వర్మ, సంయుక్త కార్యదర్శులు మహాదేవుని శ్రీనివాస్, గైని రత్నాకర్, గడప రవి కుమార్, బానోతు సందీప్, యాటకర్ల దేవేష్, లింగారెడ్డి, నారాయణ వివిధ ఆహార పదార్థాలను టెస్ట్ చెక్ నిర్వహించి, వినియోగదారులను చైతన్య పరిచారు.

# బ్యాంకులు చిత్తశుద్ధితో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందీ

**స్వయం సహాయక సంఘాల రుణాలు అందించడంలో**

**అనుకున్న లక్ష్యాలు సాధించడం అభినందనీయం**

**కలెక్టర్ సమావేశ హాలులో డీసీసీ/ డిఎల్ ఆర్సి**

**జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రివ్యూ సమావేశం**

**మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్**




బుధవారం సమీకృత జిల్లా కలెక్టర్ సమావేశాలు లో బ్యాంకు లింకేజీకి ఉన్న ప్రభుత్వ పథకాలపై బ్యాంకు కంట్రోలర్స్, సంబంధిత శాఖల అధికారో డిఎల్- ఆర్సి సమావేశం సమావేశం నిర్వహించారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (5,351 ) కోట్ల రూపాయలతో జిల్లా వార్షిక రుణప్రణాళికను నిర్ణయిస్తూ జిల్లా వార్షిక రుణప్రణాళికను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా( 5,351)కోట్ల రూపాయలతో వార్షిక రుణప్రణాళిక విడుదల చేస్తూ దానిలో ప్రాధాన్యత రంగానికి అత్యధికంగా 4,550 కోట్లు మరియు అప్రాధాన్యతా రంగానికి 802 కోట్ల రూపాయలను కేటాయించారు. ప్రాధాన్యత రంగాలైన వ్యవసాయ రంగానికి 3,166కోట్లు కేటాయించగా వ్యాపార రంగానికి 1250 కోట్లు, విద్యా రుణాలకు మరియు గృహ నిర్మాణానికి 133 కోట్లుగా ప్రణాళిక సిద్ధం చేసి బ్యాంకుల వారీగా లక్ష్యాలను నిర్దేశించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వార్షిక రుణప్రణాళిక లో అత్యధిక భాగం ప్రాధాన్యత రంగాలైన వ్యవసాయానికి కేటాయించడం జరిగిందని, సకాలంలో అర్హులైన రైతులందరికీ పంట రుణాలను అందించేలా బ్యాంకర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. లబ్ధిదారుల నుండి బ్యాంకు రుణాల రికవరీ శాతం పెరిగితే అనుకున్న లక్ష్యాలను సాధ్యమైనంత తొందరలో పూర్తి చేయవచ్చని తెలిపారు. బ్యాంకులు గత సంవత్సరం టార్గెట్ లో పంట రుణాలను అందించి నిర్దేశిత లక్ష్యాలో 76.06 %సాధించడం జరిగింది వంద శాతం లక్ష్యాన్ని సాధించడానికి కష్టపడే తత్వం అలవాటు చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పథకాలలో బ్యాంకు లింకేజీ ఉన్న వాటిలో పెండింగ్లో ఉన్న వాటిని వెంటనే గ్రౌండ్ చేయాలని బ్యాంకర్స్ ని ఆదేశించారు .అంతకుముందు లీడ్ బ్యాంకు మేనేజర్ పి నరసింహమూర్తి వివిధ బ్యాంకుల ద్వారా నిర్దేశించిన లక్ష్యాలు వాటి కనుగుణంగా సాధించిన ప్రగతి గురించి వివరించడం జరిగింది ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, డి .డి .మ్ నాబార్డ్ కృష్ణ తేజ,ఆర్బిఐ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పల్లవి,ఎస్బిఐ ఏ.జీఎం అరుణ్ జ్యోతి,యు బి ఐ నుంచి వీర రాఘవ,ఏపీ.జీవీబీ ఉదయ్ కిరణ్ కంట్రోలర్స్,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.





## ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులను అభినందించిన రోటరీ క్లబ్



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ నూతన కార్యవర్గ బాధ్యతలు స్వీకరించి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ బాధ్యులను అభినందించారు. సమాజ సేవలో మహిళలు సైతం ముందుకు రావడం పట్ల వారిని ప్రోత్సహించేందుకు రోటరీ క్లబ్ సహకారం అందిస్తుందని రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు బీరెల్లి విజయరావు అన్నారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టి ఇన్నర్ వీల్ క్లబ్బుల పట్ల ఆదరణ పెంపొందించే విధంగా ప్రజోపకరమైన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇందులో భాగంగా ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్ష కార్యదర్శులు రూపా మిట్టల్, కవిత అగర్వాల్, అదేవిధంగా ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్ష కార్యదర్శులు వైష్ణవి రాచకొండ, డాక్టర్ తేజస్వి కల కు ఫ్లవర్ బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ డిప్యూటీ గవర్నర్ ఆకుల అశోక్, రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ కార్యదర్శి గంగారెడ్డి, జితేంద్ర మలాని, వేద్ ప్రకాష్ మిట్టల్, ధీరజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకునేది లేదు

**గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ప్రతిరోజు నిర్వహించాలి**

**-అధికారులందరూ సమన్వయంతో కలిసి పని చేయాలి**

**-అభివృద్ధి పనుల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకునేది లేదు**

**-అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ**

చంద్రుగొండ టైమ్స్ అఫ్ వార్త



వర్షాకాలం వచ్చిన నేపథ్యంలో గ్రామాల్లో ఉన్న లోతట్టు ప్రాంతాలను ముందే గుర్తించి అక్కడ సహాయక చర్యలు చేపట్టాలని అన్ని శాఖల అధికారులను అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆదేశించారు. బుధవారం చంద్రుగొండ మండల ప్రజా పరిషత్ సమావేశం మందిరంలో ఎంపీపీ బానోత్ పార్వతి అధ్యక్షతనన అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మండలం అభివృద్ధిపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ... వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలైన ఇండ్లకు స్థానికంగా ఉన్న చెరువుల ద్వారా మట్టిని ఉచితంగా తోలుకొని ఆ ప్రాంతాన్ని సరిచేసుకోవాలని సూచించారు. దానికి కావాల్సిన ప్రణాళికను అధికారులందరూ కలిసి తీర్మానం చేయాలని సూచించారు.. ప్రతిరోజు గ్రామపంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మండల స్థాయి అధికారులు పరిశీలించి రిజిస్ట్రేషన్ లో సంతకాలు చేస్తున్నారా అంటూ పంచాయతీ కార్యదర్శుల ను ప్రశ్నించారు. మండల స్థాయి అధికారులు ప్రతిరోజు ఏదో ఒక గ్రామ పంచాయతీని సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పర్యవేక్షించాలన్నారు. చంద్రుగొండ ప్రధాన సెంటర్లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మండల ప్రాథమిక పాఠశాలలో వర్షాకాలం వస్తే నీరు ఎటు వెళ్లే పరిస్థితి లేకుండా పోయిందని. దానికి సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేసి నెల రోజుల్లో పనులు పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఆదేశించారు.. గ్రామాల్లో ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. ముఖ్యంగా మండల కేంద్రంలోని పాఠశాలల వద్ద, ఆర్టీసీ బస్టాండ్ వద్ద, అపరిశుభ్రత లేకుండా చూడాలన్నారు. గ్రామాల్లో వీధిలైట్లు సమస్య తలెత్తకుండా పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి విద్యుత్ స్తంభాలను, వీధిలైట్లను ఏర్పాటు చేయాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇదే సందర్భంగా ఆసుపత్రుల్లో ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కనకం తనూజా తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మండలంలో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించడం కోసం రూ 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ నిధుల ద్వారా అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. మండలంలో ఏ సమస్య శాఖల అధికారులు సమన్వయంతో పని చేసుకుంటూ ఈ ఐదు సంవత్సరాలు మండల అభివృద్ధిపై దృష్టి సారించాలని. ఏ చిన్న సమస్య తలెత్తినా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.. అభివృద్ధి పనుల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో హరితహారం కార్యక్రమం లో భాగంగా అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బి అశోక్, ఎంపీ ఓ తోట తులసీరామ్, జిల్లా కోఆప్షన్ రసూల్, అన్ని శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## వికలాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**ఇచ్చిన హామీలను నెరవేర్చాలి...**

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

వికలాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ 300రూపాయలను 3000లకు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ 6000రూపాయలకు పెంచాలని కోరారు. బుధవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో అంబాదాస్ రాజేశ్వర్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. 2011 నుండి కేంద్ర ప్రభుత్వం వాటా పెన్షన్లలో కేవలం 300 రూపాయలు మాత్రమే ఉందని, ధరల పెరుగుదల సూచి ఇండెక్స్ కు పెన్షన్స్ ను అనుసంధానం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000 లకు పెంచి వెంటనే అసులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2024 జనవరి నుండే పెరిగిన పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి 7నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. పెన్షన్స్ పెంపు కోసం 44,49,767 మంది లబ్దిదారులు ఎదురు చూస్తున్నారని, కొత్తగా దరఖాస్తు చేసిన 24.84 లక్షల మందికి ఇప్పటికి పెన్షన్ మంజూరు కాలేదన్నారు. 2014 రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్స్ మంజూరుకు ఆదాయ పరిమితి విధిస్తూ జీవో 17ను విడుదల చేసిందని, జీవో ను రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల గుర్తింపు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. ప్రతి నెల 5లోపు పెన్షన్స్ పంపిణీ చేసే విదంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న మహిళా శక్తి క్యాంటిన్లలో వికలాంగులకు 5శాతం కేటాయించే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలవేన్స్ కోసం లబ్దిదారులు గుర్తింపు పక్రియను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అద్యక్షులు ఏషాల గంగాధర్, జిల్లా ఉపాధ్యాక్షులు గైని రాములు, రాంపటేల్, షేక్ నజీర్, ముంజ సాయిలు, నజీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను పెంచుతూ జీవో జారీ చేయాలి

**పెన్షన్ సౌకర్యం ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో**

**ధర్నా, వినతి పత్రం అందజేత**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన మేము నంబర్ 1334ను తక్షణమే ఉపసంహరించుకోవాలని,అదేవిధంగా అంగన్వాడీ ఉద్యోగులు గత సెప్టెంబర్ నెలలో నిర్వహించిన 24 రోజుల సమ్మె సందర్భంగా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం మంత్రులు అధికారుల సమక్షంలో ఇచ్చిన హామీ మేరకు 65 సంవత్సరాలు నిండిన టీచర్లకు రెండు లక్షల రూపాయలు ఆయాలకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను ఇవ్వటానికి అంగీకరించటం తో పాటు ఆసరా పెన్షన్ రిటైర్మెంట్ ఉద్యోగులందరికీ అమలు జరుపుతామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. దానికి భిన్నంగా ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన సర్క్యులర్లో జీవో నెంబర్ 10 ప్రకారం 65 సంవత్సరాలు నిండిన వారందరికీ రిటైర్మెంట్ ప్రకటించాలని జూలై ఒకటో తేదీ నుంచి వారికి జీతాలు ఇవ్వబడవని సర్క్యులర్ జారీ చేయడం జరిగిందని, జీవో ప్రకారం టీచర్ కు లక్ష రూపాయలు, ఆయాకు 50 వేల రూపాయలు మాత్రమే చెల్లిస్తామని అందులో పేర్కొనడం జరిగిందన్నారు. ఇది పూర్తిగా అంగన్వాడి ఉద్యోగులను వంచించటమే అవుతుందని వారు అన్నారు.ఆదేశాలను వెంటనే ఉపసంహరించుకోవాలని గతంలో ఇచ్చిన హామీ హామీని అమలు జరపాలని అదేవిధంగా రిటైర్మెంట్ అయ్యే ఉద్యోగులకు వారసత్వ హక్కును కల్పించాలని డిమాండ్ చేశారు. అందుకొరకు కొత్త జీవో ఉత్తర్వులను ఇవ్వాలని, అదేవిధంగా సమ్మె కాలపు వేతనాలను అదేవిధంగా సమ్మె కాలపు చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా వేతనాలను పెంచి ఉద్యోగులకు కనీస వేతనాలు కల్పించి సౌకర్యాలను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.అనంతరం ధర్నా శిబిరం వద్దకు వచ్చి న ఐసిడిఎస్ పిడి కి మెమోరాండం అందజేశారు.ప్రభుత్వానికి నివేదిక పంపి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ కు నాయకులు వెళ్లి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కే. దేవగంగు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు జై శంకర్ గౌడ్, అంగన్వాడి జిల్లా కోశాధికారి పి. చంద్రకళ, ఉపాధ్యక్షులు సూర్య కళ, శివరాజమ్మ, కరుణ, నాయకులు ఎలిజబెత్ రాణి, విజయ, జ్యోతి, సందీప, సరిత, గోదావరి, లక్ష్మి, అరుణ, అంగన్వాడీ ఆయాలు, టీచర్లు పాల్గొన్నారు.

## 6 కేజీల 103 గ్రాముల ఎండు గంజాయి పట్టుకున్న ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ బృందం



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ పోలీసుల దాడిలో 6 కేజీల 103 గ్రాముల ఎండు గంజాయిని పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ స్వప్న తెలిపారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశానుసారం ఎక్సైజ్ సీఐ పి. స్వప్న ఎన్ఫోర్స్మెంట్ బృందం ఆధ్వర్యంలో విశ్వాసనీయ సమాచారం మేరకు నిజామాబాద్ నగరంలోని బైపాస్ రోడ్డుకు వెళ్లే మార్గంలో ఉన్న సంత్ నిరంకారీ సత్సంగ్ భవన్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో కొందరు వ్యక్తులు ఎండు గంజాయి అక్రమ రవాణా చేస్తున్న విషయాన్ని తెలుసుకున్నారు. ఈ సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అయితే ఇందులో ఇర్ఫాన్ ఖాన్ వద్ద 0.704 గ్రాములు, మహమ్మద్ యూనిస్ వద్ద 5 కేజీల 399 గ్రాముల ఎండు గంజాయి లభించిందని సిఐ స్వప్న తెలిపారు. అయితే ఎన్ఫోర్స్మెంట్ తనిఖీలలో భాగంగా వీరిద్దరి వద్ద ఒక టీవీఎస్ ఎక్సెల్, హోండా యాక్టివా వాహనాలు ఉన్నాయని, ఈ వాహనాలను వినియోగిస్తూ ఎండు గంజాయిని అక్రమ రవాణా చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఈ వాహనాలతో పాటు మూడు మొబైల్ ఫోన్లను, రూ. 10,090లు సీజ్ చేసినట్టు తెలిపారు. అరెస్టు చేసిన వీరిద్దరిని తదుపరి చర్యల కోసం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ అప్పగించినట్లు పేర్కొన్నారు. ఈ ఎన్ఫోర్స్మెంట్ బృందంలో ఎస్సై నరసింహ చారి, హమీద్, భోజన్న, శివకుమార్, మంజుల, ఆశన్న, లక్ష్మణ్, గంగారం, రాజన్న ఉన్నారు.

## ఎంపీపీ ఎంపీటీసీలకు ఘనంగా సన్మానం..



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్

మెదక్ జిల్లా నిజాంపేట మండలం కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎంపీటీసీలో పదవి కాలం ముగిసినందున ఎంపీడీవో రాజిరెడ్డి ఆధ్వర్యంలో వారిని శాలువాతో సన్మానించి మేమెంటావ్ అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవి కాలంలో ఎంపిటిసి లకు సహకరించిన కార్యాలయ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు ఎంపిటిసి లో పదవి కాలంలో ఎంపీటీసీలు ఏదైనా పని విషయంలో గానీ ఇతర విషయంలో కానీ ఏదైనా ఇబ్బందులు జరుగుతే మన్నించగలరని కోరారు

## ఎంపీటీసీ లత విజయ్ కుమార్ రెడ్డికి ఘనంగా సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



గొట్టిపర్తి ఎంపీటీసీ పదవి ముగిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. తుంగతుర్తి మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన ఎంపీటీసీ లత విజయ్ కుమార్ రెడ్డి నీ శాలువాతో బోకేలతో ఘనంగా సన్మానం చేశామని తుంగతుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కటకం వెంకటేశ్వర్లు పత్రిక సమావేశంలో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో మండలంలో ఎంపీటీసీగా గ్రామానికి అధిక నిధులను తెచ్చి అభివృద్ధి చేసిన ఘనత గొట్టిపర్తి ఎంపీటీసీ లత విజయ్ కుమార్ రెడ్డికి దక్కిందన్నారు పెద్ద గ్రామం కాబట్టి గ్రామంలోని మహిళా సంఘాల ద్వారా ఐకెపి సెంటర్ ను కూడా గత రెండు మూడు పర్యాయాలు గ్రామంలోని రైతులకు అందుబాటులో ఉంటూ వారు తెచ్చిన ధాన్యాన్ని ఆరబోసి శుభ్రం చేసిన వాటిని మండల జిల్లా అధికారులతో మాట్లాడి ఆ ధాన్యాన్ని పలు ఫార్వార్డ్ రైస్ మిల్లులకు పంపి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు అధిక ధరను రైతులకు వర్తించే విధంగా చర్యలు చేపట్టారు. మండలంలో మహిళా సంఘాల కన్నా అధిక మొత్తంలో మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మహిళా సంఘాలను అభివృద్ధి చేసిన ఘనత ఆమెకే దక్కింది అన్నారు. గ్రామంలోని మహిళా సంఘాలకు పావుల వడ్డీలకే రుణాలను అధిక శాతం ఇప్పించిన ఏకైక ఎంపీటీసీ లతా విజయ్ కుమార్ రెడ్డి,ఆధ్వర్యంలో మహిళా సంఘాలను అభివృద్ధి చేశామన్నారు ఈ కార్యక్రమంలో కటకం సూరయ్య జలంధర్ నరేష్ మాజీ దేవాలయ చైర్మన్ ముత్యాల వెంకన్న పలువురు కాంగ్రెస్ పార్టీ లీడర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పజలకు సేవ చేయడం నాకు దొరికిన ఒక అదృష్టం

**మండలం ఎంపీటీసీ ఫోరమ్ అధ్యక్షుడు బాల్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త నిజాంపేట్ ప్రతినిధి నిజాంపేట్



మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మడ గ్రామంలో ఈ రోజుతో నేను ఎంపీటీసీగా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నన్ను గెలిపించిన చల్మెడ గ్రామ ప్రజలకు అన్న తమ్ముళ్లకు తల్లి తండ్రి సమానులకు అక్క చెల్లెళ్లకు యువకులకు పేరు పేరున ధన్యవాదములు నన్ను నమ్మి ఎంపీటీసీ గా టీఆరెఎస్ పార్టీ టిక్కెట్ ఇచ్చినందుకు మాజీ ఎమ్మెల్యే టీఆరెఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి గారు మరియు మాజీ ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి గారు నాకు టికెట్ ఇప్పించిన మాజీ ఎంపీటీసీ భాస్కర్ రావు గారికి మరియు నిజాంపేట్ మండల ప్రజలకు నాయకులకు ధన్యవాదములు నేను 1995 లో నందిగామ సోసిటీ డైరెక్టర్ గా 2014 లో రామాయంపేట సొసైటీ డైరెక్టర్ గా మరియు 2019 లో చల్మెడ గ్రామ ఎంపీటీసీ గా గెలిపించినందుకు నేను కూడ గ్రామ ప్రజలతో మమేకమై నేను గత పది సంవత్సరాలుగా సొసైటీ విషయం లో లోన్లు కానీ వడ్ల కొనుగోలు సెంటర్ వద్ద కానీ నావాళ్ళు ని వాళ్ళు అని కాకుండా అందరికి న్యాయం జరిగేటట్టు చూశాను ఎంపీటీసీ గా గ్రామ ప్రజలకు నాకు వీలైయినంత సహాయం కానీ పని కానీ చేశినాను నాకు సహకరించిన గ్రామ ప్రజలకు మరియొక్కసారి పేరు పేరున ధన్యవాదములు జై తెలంగాణ జై కెసిఆర్

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
04-07-2024


## ప్రజా పాలనలో కాంగ్రెస్ విఫలమైంది..

### బిజెపి సీనియర్ నాయకులు శంకర్ గౌడ్


టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి రామయంపేట్



మెదక్ జిల్లా రామయంపేట్ మండల కేంద్రంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు శంకర్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రజా పాలన విషయంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు రామంపేటకు ప్రత్యేక నిధులు తీసుకువచ్చి రామయంపేట మున్సిపాలిటీకి అభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి గాలికి వదిలేసిందని విమర్శించారు

## కాంగ్రెస్ ఎంపీటీసీ నాగులకు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి రామయంపేట్



మెదక్ జిల్లా రామంపేట మండలం లక్ష్మాపూర్ కాంగ్రెస్ ఎంపీటీసీ నాగులు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు చాలువతో ఘనంగా సన్మానించారు.నేటితో ఎంపిటిసిల పదవీకాలం పూర్తవుతున్న నేపథ్యంలో ఎంపిడిఓ కార్యాలయంలో ఆయనను ఘనంగా సన్మానించారు గత ప్రభుత్వంలో ప్రతిపక్షంలో ఉండే ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన నాయకుడు ఎంపీటీసీ నాగులని అతని అభినందించారు ఈ సందర్భంగా ఎంపిటిసి నాగులు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు నాకు సహకరించినటువంటి అన్ని శాఖల అధికారులకు ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు

## ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ముదిరాజ్ సంఘం ప్రతినిధులు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం అభివృద్ధి లో కీలక పాత్ర పోషిస్తున్న మాజీ స్పీకర్ ,మాజీ మంత్రి ,ఎమ్మెల్యే, పోచారం శ్రీనివాస్ రెడ్డి వెంటే తాము నడుస్తామనికొత్త బాన్సువాడ ముదిరాజ్ సంఘం సభ్యులు బుధవారం బాన్సువాడ పట్టణంలోని ఆయన స్వగృహంలో కలిసి భరోసా వ్యక్తం చేశారు. అనంతరం శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి, అభినందనలు, శుభాకాంక్షలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్త బాన్సువాడ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఉప్పరి లింగం తో పాటు ప్రతినిధులు ,తదితరులు, పాల్గొన్నారు.

## చేయూత అందించిన పోచారం సోనిరెడ్డికి ధన్యవాదాలు తెలిపిన వరల్డ్ బాక్సింగ్ క్రీడాకారిణి

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



ఇటీవల జూన్ 20-26 తేదీ లలో భూటాన్ దేశం లోని ఫెన్సులింగ్ నందు జరిగిన అంతర్జాతీయ గ్రాప్లింగ్ టౌర్నమెంట్ లో బంగారు పతకం (గోల్డ్ మెడల్) సాధించిన ప్రతిభ తక్కడ్ పల్లి కి స్పాన్సర్షిప్ అందించిన సోని రెడ్డి పోచారం ని కలిసి ప్రతిభ తక్కడ్ పల్లి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేర్పించాలని ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు గా ప్రచారం నిర్వహించారు .బోర్లం ,నెమలి, దుర్గి ,బీర్కూర్, దామరంచ, గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ఇంటర్ పాస్ అయిన విద్యార్థులను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. కళాశాల ప్రత్యేకతను, మౌలిక సదుపాయాలను వివరించి కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వెంకట్రావు, వి. గంగాధర్, దీక్షితులు, పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షునిగా బీరెల్లి విజయరావు

### నేడు ఎన్ ఆర్ ఎస్ టి లో ప్రమాణ ప్రమాణ స్వీకారోత్సవం

### ముఖ్యఅతిథిగా హాజరుకానున్న డిస్ట్రిక్ట్ గవర్నర్ రొటేరియన్ శరత్ చౌదరి


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




రోటరీ క్లబ్ 3150 నిజామాబాద్ అధ్యక్షునిగా బీరెల్లి విజయరావు ఎన్నికయ్యారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రధాన స్వచ్ఛంద సంస్థగా గుర్తింపు ఉన్న రోటరీ క్లబ్ ప్రపంచ దేశాల్లోనే ప్రధాన సంస్థల్లో ఉన్న విషయం తెలిసిందే. సమాజానికి తమ వంతుగా సేవలందిస్తూ పోలియో మహమ్మారిని పారద్రోలి నిర్మూలించడంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఘన విజయం సాధించిన విషయం విధితమే. అంతేకాకుండా నిరక్షరాస్యత నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ విద్యను పటిష్టం చేసే దిశగా రోటరీ క్లబ్ పయనిస్తోంది. ఇదిలా ఉండగా రోటరీ క్లబ్ అంతర్జాతీయ స్థాయిలో ప్రతి సంవత్సరం ఏడాది పాటు నూతన కార్యవర్గం ఎన్నుకొని ఈ విధంగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. ప్రతి సంవత్సరం జూలై 1 నుంచి ప్రారంభమైన పదవి బాధ్యతలు ఏడాది పాటు కొనసాగి జూన్ 30న ముగుస్తుంది. అయితే ఈ సంవత్సరం రోటరీ క్లబ్ నిజామాబాద్ అధ్యక్షునిగా బీరెల్లి విజయరావు ఎన్నికయ్యారు. ఈయన నిజామాబాద్ జిల్లాలోని మాక్లూర్ మండలం మెట్టుపల్లి గ్రామానికి చెందిన బీరెల్లి నర్సింగ్ రావు, సత్య మ్మలకు జన్మించిన ఐదవ కుమారుడు.గ్రామీణ ప్రాంతానికి చెందిన విజయ రావు తన కామర్స్ గ్రాడ్యుయేషన్ ను ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేసుకున్నాడు. ప్రస్తుతం ఓ ప్రముఖ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ డిస్ట్రిబ్యూటర్ గా వ్యవహరిస్తున్నారు. అయితే సమాజ సేవా కార్యక్రమాల పట్ల ఆయనకు ఎంతో మక్కువ ఉండటంతో 2009 సంవత్సరంలో అప్పటి అధ్యక్షుడు ఆకుల అశోక్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ సభ్యత్వాన్ని పొందారు. రొటేరియన్లతో మాత్రమే కాకుండా అందరితో సన్నిహితంగా ఉండటం అందరిని చిరునవ్వుతో పలకరించడం ఆయనలో ఉన్న ప్రత్యేకత. ఇదివరకు రెండుసార్లు రోటరీ క్లబ్ ట్రెజరర్ గా వ్యవహరించారు. అదేవిధంగా మాజీ అధ్యక్షుడు రావులపల్లి జగదీశ్వరరావు తో కలిసి కార్యదర్శిగాను వ్యవహరించి వారి హయాంలో అత్యధిక ప్రాజెక్టులను నిర్వహించి రోటరీ క్లబ్ 3150 డిస్ట్రిక్ట్ లో అవార్డులను అందుకని ప్రత్యేకతను చాటుకున్నారు. అంతేకాకుండా నిజామాబాద్ జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగాను, జిల్లా వెల్మ సంఘం సంయుక్త కార్యదర్శి గాను వ్యవహరిస్తున్నారు. ఇకపోతే 1996లో పద్మతో విజయరావుకు వివాహమైంది. విజయరావు, పద్మ దంపతులకు అనురాగ్, ఆశిష్ ఇద్దరు కుమారులు. అనురాగ్ ప్రస్తుతం కెనడాలోని టొరంటోలో సిబిబిసి కంపెనీలో కన్సల్టెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్నారు. ఇకపోతే ఈ సంవత్సరం ఎన్నికైన బీరెల్లి విజయరావు తోపాటు గంగారెడ్డి కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్ చౌదరి ,గౌరవ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ సిప డి. గౌతమ్,డిప్యూటీ గవర్నర్ ఆకుల అశోక్,అసిస్టెంట్ గవర్నర్ గట్టు జ్ఞాన ప్రకాష్ హాజరుకానున్నారు.

## ఎస్సారెస్పీకాలువకు భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందించండి

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



దాదాపు పుష్కరకాలం దాటిన ఎస్సారెస్పీ 71 డిబిఎం ఉపకాలవకు సంబంధించిన నష్టపరిహారం అందకపోవడం పై బుధవారం నాగారం మండలం వర్ధమాన కోట గ్రామానికి చెందిన రైతులు నాగారం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ 2010 ఉపకాలవ నిర్మాణంలో భాగంగా తమ విలువైన భూములను కోల్పోయినాము, దీనికి సంబంధించిన అప్పటి ప్రభుత్వం అధికారులు నామ మాత్రంగా నష్టపరిహారం ప్రకటించినప్పటికీ చాలావరకు పంపిణీ చేయలేరు. అన్నిటికి మించి పట్టా భూములను కూడా అసైన్ , బంచరాయి పలు రికార్డుల్లో నమోదు చేసి , ఇన్నాళ్లు ప్రభుత్వ సహాయము అందకుండా చేశారు. అధికారుల నిర్లక్ష్యం రికార్డుల నిర్వహణ సరిగ్గా లేకపోవడం వల్ల రైతుబంధు, రైతు బీమా, బ్యాంకు రుణాలు కూడా నోచుకోలేని దుస్థితిలో రైతులను మేము ఎన్నో అవస్థలు ఎదుర్కొన్నాము.1950, 1956-1958 వరకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు చేతూవారి, కాస్త తదితర రెవెన్యూ రికార్డులను కలెక్టర్ నుండి తాసిల్దార్ వరకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎవ్వరు స్పందించలేరు. తీరా నిరాశ ఎదుర్కొన్న రైతులు తప్పని పరిస్థితుల్లో నూతన ప్రభుత్వం కు మరోసారి విజ్ఞప్తి చేశాము, ఇప్పటికైనా ఉన్నంత అధికారులు స్పందించి నష్ట పరిహారము అందించాలని కోరారు. రైతులు యరాల రామ్ రెడ్డి, ఆకుల వెంకటయ్య, బుర్ర యాదగిరి, మేడం శంకరయ్య, పూలమ్మ, వెంకన్న తదితరులు ఉన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్, రిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

తిరుమలగిరి మండలం జలాల్పురం క్రాస్ రోడ్ పరిధిలో ఇద్దరు అనుమానాస్పద గా సంచరిస్తున్న వారి నుండి 150 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని రిమాండ్ చేశామని నాగారం సిఐ రఘువీర్ రెడ్డి తెలిపారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జలాల్ పురం క్రాస్ రోడ్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న వైయ వినోద్, సాకి చక్రపాణిలను అదుపులోకి తీసుకోగా తాము గంజాయి సేవిస్తూ ఇతరులకు విక్రయిస్తున్నామని తెలిపారన్నారు తిరుమలగిరి ఎస్సై సత్యనారాయణ గౌడ్ వాహనాలను తనిఖీ చేస్తుండగా మీరు పట్టుబడ్డారని ఆయన చెప్పారు వారిని కోర్టుకు రిమాండ్ చేశామని తెలిపారు ఎవరైనా గంజాయి విక్రయిస్తే తమకు సమాచారం అందించాలని వారి పేర్లను గోప్యంగా ఉంచడం జర్గుతుంద ని చెప్పారు.

## నూతన సిఐ కొత్తపల్లి ముత్తుని కలసిన శుభాకాంక్షలు తెలిపిన రెయిన్బో విష్టాస్ అసోసియేషన్ సభ్యులు




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కుకట్ పల్లి పోలీసు స్టేషన్ నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా భాధ్యత లు స్వీకరించిన కొత్తపల్లి ముత్తు ని రెయిన్బో విష్టాస్ రాక్ గార్డెన్ అసోసియేషన్ అధ్యక్షులు బండి.మధుసూదనరెడ్డి, సంఘ సభ్యులు రామ్,ప్రమోద్ రెడ్డి, ప్రసాద్,శ్రీపాద్,పూసపాటి దీప్తి లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.

## కేసముద్రం మండల కేంద్రం నుంచి వెళ్లే నూతన బస్సులను ప్రారంభం

### ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మురళి నాయక్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




కేసముద్రం మండల కేంద్రం నుంచి ప్రముఖ పవిత్ర పుణ్య క్షేత్రాలు వేములవాడ, భద్రాచలం వెళ్లే నూతన బస్సులను ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ శాసన సభ్యులు డా'భూక్య మురళి నాయక్ ప్రారంభించారు. ఈ సదుపాయాన్ని కేసముద్రం చుట్టూ పక్కల ఉన్న గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, కేసముద్రం మండల నాయకులు, అల్లం నాగేశ్వర్ రావు, జిల్లా నాయకులు, యూత్ నాయకులు వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# మిషన్ భగీరథ నల్లాల్లో బురద నీరు..

### ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రజలు... బిందెల అడుగున పేరుకుంటున్న బురద.. ఎలా తాగాలని ప్రశ్నిస్తున్న జనాలు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి







ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ తాగునీటి సరఫరా ఎడపల్లి మండలంలో పూర్తిగా కలుషితంగా మారింది. ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికీ తాగునీటిని అందిస్తున్నారు. నల్లల ద్వారా సరఫరా అవుతున్న నీరు వర్షాకాలం వచ్చిందంటే చాలు నీరు మురికిగా మరుతూ తాగడానికి ఏమాత్రం పనికి రాకుండాపోతోంది.మురికితోపాటు బిందెలు, సంపుల్లోని అడుగుభాగంలో మొత్తం బురద పేరుకుంటున్నది.మిషన్ భగీరథ పథకంలో భాగంగా నల్లాల ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా చేస్తున్నామని గొప్పలు చెప్పు కుంటున్న అధికారులు ఆచరణలో మాత్రం దానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఎడపల్లి మండలంలో ఏ గ్రామంలో చూసినా స్వచ్ఛ మైన త్రాగు నీరు సంగతి దేవుడెరుగు గాని, పూర్తిగా మురికితో కూడిన బురద నీరు నల్లాల ద్వారా సరఫరా అవుతుందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బురద నీటిని తామె ఎలా తాగాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.మండలంలో ఎక్కడ పడితే అక్కడ పైపులైన్లు లీకేజీ కారణంగా వర్షం పడితే బురద నీరంతా మిషన్ భగీరథ, గ్రామ పంచాయతీ పైపులైన్లలోకి వెలుతుంది. పైపులైన్లలో చేరిన మురికి నీరు, బురద నీరు వాటర్ ట్యాంక్లలోకి చేరడంతో గ్రామాలలో నల్లాల ద్వారా నీరు వదిలినపుడు బురదనీరంతా నల్లాల ద్వారా ఇళ్ళలోకి వస్తుంది. గ్రామాలలో మిషన్ భగీరద నీరు తాగే వారికి బురద నీరు రావడంతో ప్రజలు ఆనీటిని తాగలేక పోతున్నారు. నల్లాల ద్వారా వస్తున్న నీరు తాగడానికి వీలులేకుండా వుంటుంది. ఈవిషయం మండల ప్రజలు అధికారులకు పలుమార్లు పిర్యాదులు చేసినా పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. లీకేజీలు అరికట్టడంలో గ్రామ పంచాయతీలు, మిషన్ భగీరద అధికారులు పూర్తిగా విఫలమయ్యారనే ప్రజలు ఆరోపిస్తున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
04-07-2024


# పసిపిల్లల కోడిగుడ్లు మాయం

- సంచిలో గుడ్లు తరలిస్తూ పట్టుబడ్డ అంగన్వాడి టీచర్ పార్వతి
- కోడిగుడ్లు ఎక్కడికి తీసుకెళ్తున్నావు అని అడగగా లబ్ధిదారునికి అని బుకాయింపు
- రావినూతలలో బయటపడ్డ బాగోతం





టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని రావినూతల అంగన్వాడి సెంటర్-3 గల కేంద్రంలో పసిపిల్లలు తినే కోడిగుడ్లను మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో అంగన్వాడి టీచర్ పార్వతి సంచిలో పెట్టుకొని రోడ్డుపై నిలుచొని ఉండగా గోవిందపురం నుండి అటువైపుగా వెళ్తున్న అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి వారు రోడ్డుమీద నిలుచొని ఉండగా వారి వద్ద ఆగి వారు పట్టుకున్న సంచిని తనిఖీ చేయగా సంచిలో కోడిగుడ్లు తీసుకొని వెళుతూ పట్టుబడింది. ఇవి ఎక్కడికి తీసుకెళ్తున్నావని సూపర్వైజర్ రమాదేవి అంగన్వాడి టీచర్ పార్వతిని అడుగగా లబ్ధిదారులకు ఇవ్వటానికి తీసుకు వెళుతున్నానని పొంతన లేని సమాధానం చెప్పింది. ఈ సమయానికి లబ్ధిదా రులకు ఇవ్వటం ఏమిటని అంగన్వాడీ టీచర్ పార్వతీని అడగ గా రెండు నెలల నుండి వారు రావట్లేదని అందుకే వారి వద్దకు తీసుకొని వెళుతున్నానని చెప్పింది. గతంలో కూడా ఆమె ఎన్నోసార్లు ఇలాంటి అవకతవకులకు పాల్పడిందని పలు పత్రికల్లో కథనాలుగా ప్రచురితమయ్యాయని అయినా కూడా ఈమెపై ఇలాంటి చర్యలు తీసుకోలేదని, ఆమె ప్రవర్తనలో మార్పు రాలేదని, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా కూడా పట్టించుకోవటం లేదని లబ్ధిదారులు చెబుతున్నారు. సంబం ధిత అధికారులు వచ్చిపోతున్నారు. తప్ప ఈ అంగన్వాడి సెంటర్ ను పట్టించుకోవడంలేదని లబ్ధిదారులు అంటున్నారు. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోతే జిల్లా అధికా రులకు, కలెక్టర్, పిడి కి ఫిర్యాదు చేస్తామని లబ్ధిదారులు గ్రామస్తులు అంటున్నారు.

### ఏసిడిపిఓ వీరభద్రమ్మ వివరణ:

అంగన్వాడి సెంటర్-3పై బుధవారం అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో ఏసిడిపిఓ వీరభద్రమ్మ వచ్చి రికార్డులు పరిశీలించగా ఆమె వద్ద కొంత స్టాకు అటు ఇటుగా ఉన్నదని తెలిపారు. అంగన్వాడి లబ్ధిదారులు అంగన్వాడి సెంటర్‌కి వచ్చి గుడ్లు తీసుకోవాలి గానీ, అంగనవాడి టీచర్ పార్వతిని నువ్వు వారి ఇంటికి పోయి ఎలా గుడ్లు ఇస్తావని ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెపై చర్యలు తీసుకోవడానికి పై అధికారులకు రిపోర్ట్ పంపిస్తున్నామని తెలిపారు.

## హత్రాస్ ఘటన బాధితులకు న్యాయం చేయాలి!

### సిపిఐ (ఎమ్.ఎల్) రెడ్ స్టార్ రాష్ట్ర కార్యదర్శి మొలుగూరి సైదయ్య



టైమ్స్ఆఫ్ వార్త-హైదారాబాద్:

హత్రాస్‌లోని ఫుల్లెరాయ్ గ్రామంలో సత్సంగం తర్వాత తొక్కిసలాటలో దాదాపు 122 మంది పౌరులు, ఎక్కువగా మహిళలు, పిల్లలు మరణించినందుకు, 150 మంది గాయపడిన వారికి సిపిఐ (ఎమ్.ఎల్) రెడ్‌స్టార్ తెలంగాణ రాష్ట్ర కమిటీ తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నదని, మృతులు, గాయపడిన వారందరికీ సరైన పరిహారం ఇవ్వాలని, క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ మొలుగూరి సైదయ్య హైదారాబాద్ లోని పార్టీ కార్యాలయంలో యోగి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మీడియా కథనాల ప్రకారం హత్రాస్‌లో జరిగే సత్సంగానికి పెద్ద ఎత్తున జనం తరలివచ్చే అవకాశం ఉందని, ఈ విషయంపై అప్పటికే జిల్లా యంత్రాంగానికి సమాచారం అందించారని, అయినప్పటికీ జిల్లా యంత్రాంగం పూర్తిగా విస్మరించిందని అన్నారు. అక్కడ సరైన ఏర్పాట్లు చేయకుండా తీవ్ర నిర్లక్ష్యానికి పాల్పడ్డారు. యోగి ప్రభుత్వం దీనిపై న్యాయ విచారణ జరిపి, ఘటనకు జవాబుదారీతనంగా, బాధ్యతగా వ్యవరించి, పరిష్కరించాలన్నారు. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలను మూఢనమ్మకాలు, సంప్రదాయవాదాల్లో ఉంచి, అక్కడ ఫాసిజం, ముఖ్యంగా హిందుత్వఫాసిజం విజృంభిస్తోందన్నారు. ప్రభుత్వం, ఫాసిస్ట్ యోగి ప్రభుత్వం మద్దతుతో మతపరమైన మూఢనమ్మకాలను, కపటత్వాన్ని, సంప్రదాయవాదాన్ని పెంచి పోషిస్తున్న బాబాల వ్యాపారం పెద్ద ఎత్తున సాగుతుండటం, ప్రజల విశ్వాసం, విశ్వాసాలను దోపిడీ చేయడం తీవ్ర ఆందోళనకరమని, ప్రజలు దాని గురించి తెలుసుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత ఉందని సైదయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (యం.యల్ )రెడ్‌స్టార్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు జక్కుల నరసింహ, శంకర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బిచ్కుంద బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త- బిచ్కుంద



కథగావ్, హజ్జల్, కుర్ల, గుండె నెమలి, మంజీరా పరివాహకం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా, ప్రభుత్వానికి రుసుము చెల్లించకుండా, అక్రమంగా ఇసుక రవాణా అవుతుందిఅని బిచ్కుంద బార అసోసియేషన్ తరపున కలెక్టర్కు, జిల్లా ఎస్పీకి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రూపంగా విజ్ఞప్తి చేసినప్పటికీ కూడా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రకాష్ పటేల్ ఆరోపించారు. రైతుల పంటలు, భూగర్భ జలాలు అడుగింటి పోతున్నాయని, అలాగే రహదారులు చెడిపోతున్నాయని విన్నవించు కున్న అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నందున, ఈనెల 5వ తేదీన బిచ్కుందలో ఇసుక అక్రమ రవాణా పై ధర్నా, నిరసన కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని ఆయన తెలిపారు .ఆ దాని పైన కూడా ఆపుదల చేయకపోతే సంబంధిత అధికారులు అక్రమ ఇసుక వ్యాపారస్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకొనుటకు వెనుకడుగు వేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బార అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్, శంకర్ పటేల్, విటల్ రావు,శివాజీ మహబూబ్ దితరులు పాల్గొన్నారు.


# ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ..

### రుణమాఫీ కసరత్తు శరవేగం...

### రాష్ట్ర టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు



టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీని ఏకకాలంలో చేయనున్నట్లు రాష్ట్ర టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు వెల్లడించారు. బుధవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో కేంద్ర సహకార బ్యాంకు నిర్వాహకులు రైతులతో నిర్వహించిన అత్యవసర సమావేశానికి రాష్ట్ర టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రుణమాఫీ మార్గదర్శకాలను రైతులకు వివరించారు. రుణమాఫీకి సంబంధించిన కసరత్తు శరవేగంగా జరుగుతుందని, దేశ చరిత్రలోనే తెలంగాణలో ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేయడం కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమైందని స్పష్టం చేశారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రైతు రుణమాఫీతో దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలన సాగిస్తుందన్నారు. ఈ రుణమాఫీ తరువాత అన్నదాతలు యదావిధిగా మళ్ళీ పంట రుణాలను పొందవచ్చని తెలిపారు. దీంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలకు

# ఆత్మీయ వీడుకోలు..










### ఆత్మీయ పలకరింపులతో అధికారులు, నాయకులు, అభిమానులు ఘన సన్మానం

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో బుధవారం అధికారులు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ టెస్కాబ్ ఛైర్మెన్ మార్నేని రవీందర్ రావు హాజరై, మాట్లాడుతూ.... గత ఐదు సంవత్సరాలుగా తమతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అందరూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అలంకరించి, ప్రజలకు ఉన్నతమైన సేవలను అందించి, మన్ననలను పొందాలని సూచించారు. అనంతరం వారికి అభినందనలు తెలిపారు. ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జడ్పీటీసీ మార్గం భిక్షపతి, వైస్ ఎంపీపీ సొప్పరి సోమలక్ష్మి సోమయ్య, (వీరి కాలంలో విధులు నిర్వహించి, బదిలీపై వెళ్లిన) గత ఎంపిడిఓ రాజ్యలక్ష్మిలను అధికారులు, ఎంపీటీసీలు, నాయకులు పుష్పగుచ్ఛాలను అందించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... గత ఐదు సంవత్సరాలుగా వారు అందరితో పంచుకున్న బందాలను, అనుబంధాలను గుర్తుచేసుకున్నారు. ప్రజాప్రతినిధులుగా గ్రామాల్లో తాము చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో వర్ధన్నపేట మండల పరిధిలోని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు 100% పూర్తి చేసామని, అందుకు నిదర్శనంగా అభివృద్ధిలో ఎంపిడిఓ రాజ్యలక్ష్మి ఉత్తమ పురస్కారం అందుకున్నారని తెలిపారు. ఐదేళ్ల కాలంలో వారు కలిసి పని చేసిన మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మహిళా ఎంపీటీసీలు ఉద్వేగానికి లోనయ్యారు. అధికారులను, ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించి, ఒకరికొకరు ఆత్మీయ వీడుకోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ ఛైర్మెన్ గుజ్జ గోపాల్ రావు, ఎమ్మార్వో విజయసాగర్, వివిధ శాఖల మండల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.